క్లుప్తంగా

మళ్లీ జగనే సీఎం కావాలంటూ పాదయాత్ర



గురునాథ్‌యాదవ్‌ను అభినందిస్తున్న మంత్రి ధర్మాన

శ్రీకాకుళం రూరల్: రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావాలంటూ టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకుడు గురునాథ్‌యాదవ్ తిరుపతికి పాదయాత్ర చేపట్టిన సంగతి తెలిసిందే. శుక్రవారం పెదపాడు చేరుకుని మంత్రి ధర్మాన ప్రసాదరావును మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సక్రమంగా మెనూ అమలు



వంటలను పరిశీలిస్తున్న ఎంఈఓ

ఎచ్చెర్ల: విద్యార్థులకు భోజనాన్ని సక్రమంగా అందజేయాలని లావేరు ఎంఈవో–2 మురళి అన్నారు. తామాడలోని ఏపీ మోడల్ స్కూల్‌ను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూను సక్రమగా అమలు చేయాలని సిబ్బందికి సూచించారు. 8, 9, 10 విద్యార్థులకు నిర్వహించిన చెకుముఖి పరీక్షలను, సైన్స్ ల్యాబ్‌ను పరిశీలించారు.

ప్రభుత్వ పథకాలు రైతులకు చేరాలి



మాట్లాడుతున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రభుత్వ పథకాలు రైతులకు చేరాలని ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎచ్చెర్ల మండల వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని శుక్రవారం నిర్వహించి పలు అంశాలు చర్చించారు. రైతులకు ఈ–క్రాంపింగ్ పూర్తిస్థాయిలో చేయాలని, నారాయణపురం కుడికాలువ సాగునీటి కష్టాలపై దృష్టిపెట్టాలని, తోటపాలెం ఎత్తిపోతల పథకానికి ప్రతిపాదనలు పంపాలని, తదితర అంశాలపై చర్చించారు. మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు బొడ్డేపల్లి సుధాకర్, వ్యవసాయ అధికారి వై.సురేష్ పాల్గొన్నారు.

అనురాగ నిలయానికి వితరణ



వాషింగ్ మిషన్ అందజేస్తున్న యూనియన్ బ్యాంకు ఉద్యోగులు

శ్రీకాకుళం కల్చరల్: రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శాంతాకల్యాణ్ అనురాగ నిలయానికి యూనియన్ బ్యాంకు వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా వాషింగ్ మిషన్‌ను శుక్రవారం వితరణ చేశారు. రీజనల్ హెడ్ ఎం.వెంకటతిలక్, కార్యాలయ సిబ్బంది మానవతా దృక్పథంతో ఆశ్రమానికి సుమారు రూ.30వేలు విలువైన బీరువా, వాషింగ్ మిషన్‌లను విరాళంగా అందచేశారు. కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ తేజేశ్వరరరావు, బ్రాంచ్ హెడ్ టి.వైకుంఠరావు, బిజినెస్ రిలేషన్‌షిప్ మేనేజర్, ఆశ్రమ సిబ్బంది సాయికిరణ్, లలితా, సంగమేశ్వరరావు, రెడ్‌క్రాస్ సిబ్బంది గుణాకరరావు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చెకుముఖి పోటీలు



మాట్లాడుతున్న హెచ్‌ఎం శ్రీనివాసరావు

ఎచ్చెర్ల: లావేరు మండలం బుడుమూరు ఉన్నత పాఠశాలలో చెకుముఖి సైన్స్ టాలెంట్ పరీక్షను విద్యార్థులకు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఉరిటి శ్రీనివాసరావు మట్లాడుతూ.. విద్యార్థులు శాస్త్రీయ వైఖరిని కలిగి ఉండాలన్నారు. జీవశాస్త్ర ఉపాధ్యాయుడు పూజారి గోవిందరావు, ఉపాధ్యాయులు ఎస్.కె.ప్రసాద్, రమేష్‌బాబు, కె.వెంకటరావు, ఎం.అనూరాధ, కె.చిన్నా, పెంటయ్య పాల్గొన్నారు.

ఆర్డీఓను కలిసిన వీఆర్‌ఓల సంఘ ప్రతినిధులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: శ్రీకాకుళం రెవెన్యూ డివిజన్ అధికారి సీహెచ్.రంగయ్యను జిల్లా వీఆర్వోల సంఘం అధ్యక్షుడు వంజరాపు రమేష్‌కుమార్, రాష్ట్ర నాయకులు ప్రగడ వేణుగోపాలరావు, పోలాకి మండల అధ్యక్షుడు బోర జగన్నాథం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు.

వైఎస్సార్‌సీపీతోనే పేదల సంక్షేమం

● ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



శ్రీకాకుళం రూరల్: ప్రగతి పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు



జి.సిగడాం: జి.సిగడాంలో పాదయాత్రగా వెళ్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: వైఎస్సార్‌సీపీతోనే పేదల సంక్షేమం సాధ్యమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. చిలకపాలెం, అల్లినగరం గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా పార్టీ జెండాను, మానమ్మకం నువ్వే జగన్ ఫ్లెక్సీలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి, జెడ్పీటీసీ బల్లాడ హేమమాలినీ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ముద్దాడ శంకర్, జేసీఎస్ ఇన్‌చార్జి మూగి శ్రీరాములు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షలు బొడ్డేపల్లి సుధాకర్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నక్క కృష్ణమూర్తి, మండల పరిషత్ విప్ బగ్గు రాజారావు, మండల యువజన విభాగం అధ్యక్షుడు కొత్తకోట సూర్యారావు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం

జి.సిగడాం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. జి.సిగడాం పంచాయతీలో ఏపీ వై నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పలు వీధిల్లో పాదయాత్ర చేశారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, వైస్ ఎంపీపీ తోలేటి వెంకటరావు, పీఏసీఎస్ చైర్మన్ ఏర్నేన ప్రకాశరావు, నాయకులు నాయిన సింహాచలం, చిత్తిరి మోహన్, నక్క ప్రసాదరావు, మీసాల రాంబాబు, మామిడి బలరాం, ముద్దాడ గౌరీ, వెలిది సాయిరాం, బాలి అప్పలసూరి, సురేష్‌కుమార్, శ్రీనివాసరావు, నారాయణరావు, రమేష్, అదిత్య వర్మరాజు, రమణ పాల్గొన్నారు.

లావేరులో..

ఎచ్చెర్ల: మండల కేంద్రం లావేరు –1 సచివాలయం పరిధిలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పాల్గొని వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. సీఎం వైఎస్ జగన్‌ను అమలు చేస్తున్న సంక్షేమాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతంనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, అలుపన నారాయణరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు గొర్లె అప్పలనాయుడు, బొంతు సూర్యానారాయణ, లంకలపల్లి గోపి, నడిమింటి కుమారి, ఉర్లాపి లక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు రాధ, ఇనపకుర్తి సతీష్, దామోదరరావు, త్రినాథ, నారాయణరావు, చక్రధర్, అప్పలరాజు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ జెండా రెపరెపలు..

రణస్థలం: ఇంటింటా సంక్షేమ కాంతులు వికసించినందునే రాష్ట్రానికి సీఎం జగన్ మరలా కావాలని ప్రజలు కొరుకుంటున్నారని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా జె.ఆర్.పురం–1, 2 గ్రామ సచివాలయాల పరిధిలోని పార్టీ జెండా ఆవిష్కరించారు. అలాగే దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, మండల పార్టీ అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి చిల్ల వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, మహిళ అధ్యక్షురాలు గురాన మానస, మండల నాయకులు మైలపల్లి కామరాజు, జె.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ, గ్రామ నాయకులు పచ్చిగుళ్ల సాయిరాం, ఇదదాసుల తిరుపతిరాజు, టేకి బ్రహ్మాజీ, పిన్నింటి సత్యంనాయుడు ఉన్నారు.

అవినీతి రహిత పాలన..

గార: నాలుగున్నరేళ్లుగా అవినీతి రహిత పాలన అందిస్తున్నామని ఎంపీపీ గొండు రఘురామ్ అన్నారు. శుక్రవారం శాలిహుండం సచివాలయంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ పీస గోపి, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, ఎంపీడీవో సంజీవ రమణయ్య, ఈవోపీఆర్డీ పి.శ్రీనివాసరావు, అరవల రామకృష్ణ, గుండ భాస్కరరావు, కొంక్యాన ఆదినారాయణ, జల్లు గౌరీపతినాయుడు, చింతల గడ్డెయ్య, కొయ్యాన నాగభూషణం, శిమ్మ ధర్మరాజు, గొల్లంగి వెంకటేశ్వర్లు, గుజ్జల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



ఎచ్చెర్ల: లావేరులో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న సూరిబాబు, రామ్‌మనోహర్‌నాయుడు



జె.ఆర్.పురం–2లో సంక్షేమ పథకాలను వివరిస్తున్న నాయకులు, అధికారులు



గార: పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎంపీపీ గొండు రఘురాం



ఎచ్చెర్ల క్యాంపస్: అల్లినగరంలో పథకాల ఫ్లెక్సీ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



జి.సిగడాం: నడిమివలసలో పథకాలపై అవగాహన కల్పిస్తున్న ఎంపీపీ సత్యవతి

సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట

శ్రీకాకుళం రూరల్: సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. రాగోలులో శుక్రవారం నిర్వహించిన వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమంలో భాగంగా ప్రగతి బోర్డులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబటి నిర్మల, జెడ్పీటీసీ రుప్ప దివ్య, మండల పార్టీ నాయకులు చిట్టి జనార్దనరావు, సర్పంచ్ గేదెల చెంగల్వరావు, పార్టీ నాయకులు గంగు నరేంద్రకుమార్, ఎంపీడీఓ శిమ్మ రామ్మోహన్, ఈఓపీఆర్డీ ప్రకాశ్‌రావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): అరసవల్లి ఏపీహెచ్‌బి కాలనీ పరిధిలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు, జెఎం శ్రీనివాస్, అంబటి శ్రీనివాసరావు, అంధవరపు రమేష్, పాలకొండ అప్పారావు పాల్గొన్నారు.

నడిమివలసలో..

జి.సిగడాం: నడిమివలస గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమాన్ని ఎంపీపీ మీసాల సత్యవతి, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ నిర్వహించారు. సంక్షేమ పథకాలను తెలియజేశారు. నోడల్ అధికారి ఎస్.శ్రీనివాసరావు, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, పీఏసీఎస్ చైర్మన్ ఏర్నేన ప్రకాశరావు, సర్పంచులు బాలి సావిత్రమ్మ తొత్తడి రామారావు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పథకాల మంజూరు

● గడపగడపకూ మన ప్రభుత్వంలో మంత్రి ధర్మాన



పెద్దపాడులో పర్యటిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఎన్నికల ముందు విపక్ష నేత హోదాలో ఊరూరా తిరిగి ప్రజల కష్టనష్టాలు గుర్తించి పాదయాత్రలో చెప్పినవన్నీ చేసిన ఏకైక నాయకుడు సీఎం జగన్.. ఇవాళ నాలుగున్నరేళ్ల పాలన అనంతరం ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవాలని తమలాంటి నాయకులను ఆదేశించారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళం నగరంలో పెద్దపాడు–1 సచివాలయం పరిధిలో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే నాయకుడని, టీడీపీ నేత అబద్ధాలు చెప్పి మోసం చేసే నాయకుడని, ఈ ఇద్దరిలో ఎవరు మాటకు విలువిస్తారో మీకే తెలుసన్నారు. పెద్దపాడులో 1200 మందికి ఇళ్లు ఇచ్చామని, 2014కి ముందు పరిస్థితి గుర్తించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చల్లా ఓబులేసు, యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, సాధు వైకుంఠరావు, పట్టణ వైఎస్సార్ సీపీ క్లస్టర్–1 అధ్యక్షుడు చౌదరి సతీష్, నాయకులు రఫీ, గేంజి వాసు, రుప్పగిరి, బాగు దశరథ, నక్క దేవానంద్, రవికుమార్, కలగ వెంకటబాబు, పాలిన జగన్నాథం, ఈశ్వరరావు, బొట్ట సింధుయాదవ్, బొట్ట పాపి, తంగి అప్పనస్వామి, బుర్ల ఉమా మహేశ్వరరావు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుపై దృష్టి సారించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

గార: వరి కోతలు ప్రారంభమైనందున ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై దృష్టి సారించాలని ఎంపీపీ గొండు రఘురామ్ అధికారులకు సూచించారు. గార మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు ముందే మిల్లర్లతో సమావేశం నిర్వహించాలన్నారు. ఈ ఏడాది రబీలో సాగునీటి కాలువ ద్వారా నీరు వచ్చే పరిస్థితి లేనందున ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలన్నారు. సమావేశంలో మండల ప్రత్యేకాధికారి బి.రమణమూర్తి, జిల్లా అగ్రిసలహా మండలి సభ్యులు అరవల చిన్నప్పారావు, పీస శ్రీహరిరావు, ఎంపీడీఓ సంజీవ రమణయ్య, డీటీ ప్రసాదరావు, ఏవో డి.పద్మావతి పాల్గొన్నారు.

కామర్స్‌తో ఉద్యోగ అవకాశాలు



మాట్లాడుతున్న మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సూర్యచంద్రరావు

శ్రీకాకుళం న్యూకాలనీ: కామర్స్ విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభిస్తున్నాయని శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కింతలి సూర్యచంద్రరావు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ అకౌంటింగ్ దినోత్సవం సందర్భంగా కళాశాల వాణిజ్యశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో చార్టెడ్ అకౌంటెంట్ బరాటం శ్రీరామ్మూర్తి, హెచ్‌వోడీ లబ్బ కృష్ణారావు, వైస్ ప్రిన్సిపాల్ పి.శంకర్‌నారాయణ, లెక్చరర్స్ సంతోషి, లలితాభాయ్, సూర్యసునీత, బి.ప్రభాకరరావు, రామజోగినాయుడు, లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు. శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలోనూ సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖ, చార్టెడ్ అకౌంటెంట్ డి.కృష్ణచైతన్య, హెచ్‌వోడీ హనుమంతు లక్ష్మీపతి, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రోణంకి హరిత, సీహెచ్ శ్రీరామ్మూర్తి, పీవీ రమణ, ఎస్.ఈశ్వరరావు, అరుణకుమారి, పావని, కె.చిన్నారావు, కె.వాసు, వి.రజని పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 77 మంది ఎంపిక



మాట్లాడుతున్న ఉపాధి అధికారి కొత్తలంక సుధ

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన జాబ్‌మేళాలో 77 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. బలగ హాస్పిటల్ జంక్షన్‌లో ఉన్న డీఎల్‌టీసీ శిక్షణా సంస్థలో జరిగిన ఈ జాబ్‌మేళాకు 215 మంది హాజరుకాగా 77 మంది ఎంపికైనట్టు ఉపాధి అధికారి కొత్తలంక సుధ తెలిపారు. పేటీఎం, 2050 హెల్త్‌కేర్, వరుణ్ మోటార్స్ కంపెనీ, డెక్కన్ ఫైల్ కెమికల్స్ తదితర సంస్థల్లో ఉద్యోగాలు భర్తీ చేశారు. కార్యక్రమంలో ఆయా సంస్థల ప్రతినిధులు మహేష్‌కుమార్, రాజీవ్ వర్మ, రమణ, హరిబాబు, ఐటీఐ ఏడీ వై.రామ్మోహన్‌రావు, సెట్‌శ్రీ మేనేజర్ అప్పలనాయుడు, మన్మధ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి సన్యాసినాయుడు

శ్రీకాకుళం న్యూకాలనీ: చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు తెలిపారు. శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో శుక్రవారం లింగ అసమానతలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖ, అడ్వకేట్ జి.ఇందిరాప్రసాద్, వెంకటస్వామి, డాక్టర్ ఆర్.హరిత, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ ఎస్.అరుణకుమారి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రిగ్స్ పోటీల విజేతలకు బహుమతులు



విజేతలతో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

శ్రీకాకుళం న్యూకాలనీ: కొయ్యాం జెడ్పీహెచ్‌స్కూల్‌లో జరుగుతున్న గ్రిగ్స్ పోటీల్లో విజేతలకు నిలిచిన క్రీడాకారులకు పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ జీరు రామారావు, సర్పంచ్ జీరు అయ్యప్పరెడ్డి, ఎచ్చెర్ల ఎంఈవో–2 రాజకిషోర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జి.దయానందకుమార్, పీడీలు జగన్నాథరావు, టి.లక్ష్మణరావు, పీఈటీ సంఘ నాయకులు ఎం.వి.రమణ, సాదు శ్రీనివాసరావు, చల్లా జగదీష్, ఎ.రాజగోపాల్, ఉపాధ్యాయులు బి.లక్ష్మీనారాయణ, ఆర్.సీతాన్నాయుడు పాల్గొన్నారు.

పాఠశాలలో దీపావళి సంబరాలు



దీపాలను తిలకిస్తున్న విద్యార్థులను

జి.సిగడాం: అద్వాన్నంపేట ఎంపీపీ పాఠశాలలో శుక్రవారం ముందస్తు దీపావళి పండుగను జరుపుకున్నారు. దీపాలను వెలిగించి పండుగ ప్రాధాన్యాన్ని విద్యార్థులకు ఉపాధ్యాయులు తెలియజేశారు. హెచ్‌ఎం కె.అరుణకుమారి, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

బైజూస్ జిల్లా నోడల్ ఆఫీసర్‌గా గురుగుబెల్లి



శ్రీకాకుళం న్యూకాలనీ: రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన బైజూస్ జిల్లా నోడల్ ఆఫీసర్‌గా గురుగబెల్లి భాస్కరరావు నియమితులయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో 4 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు బైజూస్ ద్వారా విద్యను అందించే పథకానికి పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖాధికారి కె.వెంకటేశ్వరరావు ఈ నియామక ఉత్తర్వులు అందజేశారు. భాస్కరరావు సంతకవిటి మండలం హంజరాం ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జీటీగా పనిచేస్తున్నారు.

దయల్ యువర్ డీఎంకు మూడు వినతులు

శ్రీకాకుళం అర్బన్: ఏపీఎస్ ఆర్టీసీలో శ్రీకాకుళం ఒకటి, రెండు డిపోల పరిధిలో ఆయా డిపోల మేనేజర్లు పి.మల్లికార్జునరాజు, కె.ఆర్.ఎస్.శర్మ శుక్రవారం డయల్ యువర్ డీఎం నిర్వహించారు. ముగ్గురు ప్రయాణికులు బస్సు సర్వీసుల కోసం విన్నవించారు.

వసతి సౌకర్యాలపై ఆరా

శ్రీకాకుళం రూరల్: పెదపాడులోని అంబేడ్కర్ గురుకులాన్ని ఏపీ స్టేట్ ఫుడ్ కమిషన్ మెంబర్ బి.కాంతారావు శుక్రవారం పరిశీలించారు. వసతి, భోజన సౌకర్యాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

శ్రీకాకుళం అర్బన్: శ్రీకాకుళం అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని 18వ వార్డు యాతవీధి అంగన్‌వాడీ కేంద్రంలో హెల్పర్స్ పోస్టు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీవో జి.శోభారాణి తెలిపారు. ఆసక్తి గల వారు ఈ నెల 17లోగా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

గార: కొత్తూరులో అంగన్‌వాడీ హెల్పర్ (ఎస్సీ), కె. మత్స్యలేశం –1లో హెల్పర్ (ఓసీ, ఈడబ్ల్యూఎస్) పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గార సీడీపీవో రాధామాధవి ఒక ప్రకటనలో తెలిపారు.

రణస్థలం: కోష్ట గ్రామంలో అంగన్‌వాడీ కార్యకర్త పోస్టుకు దరఖాస్తులు అహ్వానిస్తున్నామని రణస్థలం ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి సీహెచ్ ఝాన్సీరాం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న ఎస్సై అభ్యర్థులు ఈ నెల 17వ తేదీలోపు దరఖాస్తు అందజేయాలన్నారు. 21 నుంచి 35 ఏళ్లలోపు ఉండి పదో తరగతి ఉత్తీర్ణులై ఉన్నవారు అర్హులన్నారు.

మానసిక అవగాహనకు 'అంతర్మథనం'

శ్రీకాకుళం: విద్యార్థుల్లో మానసిక అవగాహన కలిగించేందుకు, మనోధైర్యం పెంచేందుకు అంతర్మథనం లఘుచిత్రం నిర్మిస్తున్నట్లు శ్రీకాకుళం మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రవి వెంకటాచలం తెలిపారు. మెడికల్ కళాశాల వద్ద శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యుక్త వయసులో కలిగే బలహీనతలు, ఆకర్షణలు ఎదుర్కోవటానికి కావలసిన ఆత్మవిశ్వాసం పెంచేలా మానసిక విభాగం ద్వారా లఘుచిత్రం రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఓటమికి కుంగిపోకుండా జీవితంలో నిలదొక్కుకుని పోరాడేలా మానసిక ధైర్యం నింపుతుందన్నారు.

నాకౌట్ దశకు బీఆర్‌ఏయూ కబడ్డీ జట్టు

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం కబడ్డీ జట్టు కాకినాడ జేఎన్‌టీయూలో జరుగుతున్న సౌత్ జోన్ విశ్వవిద్యాలయాల పోటీల్లో శుక్రవారం రెండు జట్లపై విజయం సాధించి నాకౌట్‌కు దశకు చేరింది. హైదరాబాద్‌కు చెందిన మల్లా రెడ్డి విశ్వవిద్యాలయంపై 48–21, బాసర ఆర్‌జీయూకేటీపై 45–18 పాయింట్ల తేడాతో విజయం సాధించిందని పీడీ శ్రీనివాసరావు తెలిపారు.

పండుగల ప్రాధాన్యం తెలుసుకోవాలి

ఎచ్చెర్ల క్యాంపస్: విద్యార్థులు పండుగల ప్రాధాన్యతను తెలుసుకోవాలని అక్షర సేవాసమితి అధ్యక్షుడు బొడిగి మధు అన్నారు. కుశాలపురం ప్రాథమికోన్నత పాఠశాలలో దీపావళి పండుగ ప్రాధాన్యతపై విద్యార్థులకు అక్షర సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. బాణసంచా కాల్చే సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.

దిశ యాప్‌పై అవగాహన

ఎచ్చెర్ల క్యాంపస్: విద్యార్థులు దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని ఎచ్చెర్ల పోలీసులు అన్నారు. చిలకపాలెంలోని శివానీ, ఎచ్చెర్లలోని వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో దిశ యాప్ ప్రాధాన్యతపై విద్యార్థినులకు శుక్రవారం అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, మహిళల వేధింపులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. దిశ యాప్ మహిళల రక్షణకు ఉపయోగపడుతోందన్నారు.

జి.సిగడాం: జి.సిగడాంలో కూడా దిశ యాప్ ప్రాధాన్యతపై పోలీసులు విద్యార్థినులకు అవగాహన కల్పించారు. యాప్‌ను డౌన్‌లోడ్ చేయించారు. ఎస్సై సామంతుల రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తరాది మఠం భూమిని కాపాడాలి

గార: శ్రీకూర్మంలో ఉత్తరాది మఠం భూమి ఆక్రమణలు తొలగించాలని విశ్వహిందూ పరిషత్, భజరంగదళ్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఉత్తరాది మఠం వద్ద సభ్యులు నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు గొద్దు భాస్కరరావు, ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి ఉంగటి వెంకటరమణ, ప్రఖండ సంయోజిక్ వంజల శ్రీనివాస్‌రావు, కుప్పిలి గణపతిరావు, రావాడ రాజశేఖరం పాల్గొన్నారు.

మహానందీశ్వరునికి అభిషేకాలు

శ్రీకాకుళం కల్చరల్ : గుడివీధిలోని ఉమారుద్ర కోటేశ్వర స్వామి ఆలయంలో పెద్ద నందీశ్వరునికి శుక్రవారం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు ఆరవెల్లి శ్రీరామమూర్తి, చంద్రశేఖరశర్మ ఆధ్వర్యంలో బహుళ త్రయోదశి ప్రదోషకాల సమయంలో పూజలు చేశారు.